W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

వరంగల్

19-4-2026









02

## ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారు యమ లోకానికే

### కాజిపేట పోలీసుల వినూత్న కార్యక్రమం

మహా వరంగల్ బ్యూరో: హనుమకొండ జిల్లా కాజీపేట రహదారి పై ట్రాఫిక్ నిబంధనల పట్ల వాహనదారుల్లో మార్పు తీసుకురావడానికి కాజీపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పి వెంకన్న ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు శనివారం వినూత్న ప్రచారాన్ని నిర్వహించారు



03

# ఓరుగల్లు.. ఘల్లు ఘల్లు

- ఘనంగా ప్రపంచ వారసత్వ దినోత్సవం
- హనుమకొండ కాళోజీ కళాక్షేత్రంలో ప్రత్యేక కార్యక్రమం
- ప్రేక్షకులను ఆకట్టుకున్న పేరిణి శివతాండవం

వరంగల్ నగరానికి ఉన్న ఘనమైన చరిత్రను భావితరాలకు అందించడం మనందరి బాధ్యత అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. ప్రపంచ వారసత్వ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం సాయంత్రం హనుమకొండ బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రంలో కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ (కుడా), కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.

- మహా వరంగల్ బ్యూరో

## తెలంగాణలో ప్లాస్టిక్ పూల నిషేధం?

తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకున్నారని ఇక ప్లాస్టిక్ పూల పై నిషేధం అమల్లోకి తెస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు మార్కెటింగ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసిందని సమాచారం. ఇక నుంచి రాష్ట్రంలోని ప్రభు త్వ మార్కెట్లలో ప్లాస్టిక్ పూలను విక్రయించకూడ దని, ఎవరైనా అమ్మితే చర్యలు తీసుకుంటామంటూ హెచ్చరించింది. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ రైతు బజార్లు, ప్రభుత్వ మార్కెట్లలో ఈ నిషేధం అమల్లోకి తెచ్చింది.



07



06

## అభివృద్ధిలో పశ్చిమ నియోజకవర్గం ముందంజ

ప్రజా పాలన అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శనివారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమానికి నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ పాల్గొన్నారు.



# ప్రపంచ వారసత్వ దినోత్సవం

## బమ్మెర పోతనకు ఘన నివాళి అర్పించిన జిల్లా కలెక్టర్ సత్య శారద





**మహా వరంగల్ బ్యూరో:** ప్రపంచ వారసత్వ దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్ జిల్లాలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు సాహిత్య శిఖరం, సహజ కవి బమ్మెర పోతనను స్మరించుకుంటూ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. వరంగల్ నగరంలోని పోతన ఆడిటోరియంలో నిట్ రిటైర్డ్ ప్రొఫెసర్ పాండురంగారావు ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, తొలుత బమ్మెర పోతన విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన సంస్కృతికి మూలస్తంభాలైన కవులను గౌరవించుకోవడం మన బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. మన వారసత్వ సంపదను భావి తరాలకు అందించడంలో ఇలాంటి సాహిత్య కార్యక్రమాలు కీలకమని అన్నారు . మన సంస్కృతి, సంప్రదాయాలు, చారిత్రక కట్టడాలే మన నిజమైన ఆస్తి అని వీటిని కాపాడుకోవడంలో విద్యార్థుల పాత్ర అత్యంత కీలకం అని అన్నారు. విద్యార్థులు చిన్నతనం నుంచే మన గొప్ప వారసత్వంపై అవగాహన పెంచుకోవాలని చెప్పారు. ప్రపంచ వారసత్వ దినోత్సవం రోజున పోతన వంటి మహనీయుడిని స్మరించుకోవడం మనందరికీ గర్వకారణమని కలెక్టర్ తెలిపారు. ఈ వేడుకల్లో వివిధ పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థులు అలరించిన విద్యార్థుల పద్య పఠనంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. పోతన రచించిన భాగవత పద్యాలను విద్యార్థులు మధురంగా ఆలపించి సభికులను



ముగ్ధులను చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ పాండురంగారావు , శ్రీధర్ రావు కో కన్వీనర్ తో పాటు పలువురు విద్యావేత్తలు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సాహిత్య అభిమానుల తో పాటు జిల్లా అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమం చివరలో పద్య పఠనంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.



# బ్లాక్ స్పాట్స్ గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలి

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**మహా వరంగల్ బ్యూరో:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న “అరైవ్ అలైవ్” రోడ్డు భద్రత కార్యక్రమం ముగింపు సందర్భంగా గవిచర్ల క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వాహనదారులు హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం తప్పనిసరిగా చేయాలని, వేగ నియంత్రణ పాటించాలని తెలిపారు. బ్లాక్ స్పాట్స్ గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే, యువత రోడ్డు భద్రత పై బాధ్యతతో వ్యవహరించాలని, అప్రమత్తంగా డ్రైవింగ్ చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో అధికారి శోభన్ , సంబంధిత శాఖల అధికారులు, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారు యమ లోకానికే

## కాజిపేట పోలీసుల వినూత్న కార్యక్రమం

**మహా వరంగల్ బ్యూరో:** హనుమకొండ జిల్లా కాజీపేట రహదారి పై ట్రాఫిక్ నిబంధనల పట్ల వాహనదారుల్లో మార్పు తీసుకురావడానికి కాజీపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పి వెంకన్న ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు శనివారం వినూత్న ప్రచారాన్ని నిర్వహించారు. ‘అరైవ్ అలైవ్’ ముగింపు కార్యక్రమంలో భాగంగా హెల్మెట్ ధరించకుండా ప్రయాణిస్తున్న వాహనదారులను ఆపి యమధర్మరాజు, చిత్రగుప్తుడి వేషధారణలో ఉన్న పోలీసు కానిస్టేబుళ్లు వారికి అవగాహన కల్పించారు. హెల్మెట్ లేని ప్రయాణం ప్రాణాలకే ప్రమాదమని ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారు నేరుగా యమ లోకానికే అని యమ ధర్మరాజు’ హెచ్చరిస్తూ చేసిన వినూత్న ప్రచారం నగర ప్రజలను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అదనపు డీసీపీ ప్రభాకర్ రావు మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను నిబంధనల కోసం కాకుండా, తమ సొంత భద్రత కోసం ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వారికి జరిమానాలు విధించడమే కాకుండా, ఇలాంటి వినూత్న కార్యక్రమాల ద్వారా వారిలో ఆలోచన రేకెత్తించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. హెల్మెట్ ధరించిన వారికి గులాబీ పువ్వు నిచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో కాజీపేట ట్రాఫిక్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధిపై అధికారులతో సమీక్ష

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శనివారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు తో పాటు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు తో పాటు వర్ధన్నపేట మండలం లోని కట్ర్యాల గ్రామ పరిధిలో సుమారు 5 ఎకరాలలో సాండ్ బజార్ కోసం స్థల సేకరణ పై ఎమ్మెల్యే సమీక్షించడం జరిగింది. ముఖ్యంగా గోదావరి ఇసుక బజారు ఏర్పాటులో స్థానిక ట్రాక్టర్ డ్రైవర్ లకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి సంధ్యారాణి, ఆర్డీవో సుమ, వర్ధన్నపేట తాహసిల్దార్ విజయ సాగర్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# జనగణన ప్రక్రియను బాధ్యతతో నిర్వహించాలి

- సమగ్ర సమాచారమే జనగణన లక్ష్యం
- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్ల శిక్షణా శిబిరాన్ని సందర్శించిన కలెక్టర్

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ జనగణన కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించేందుకు ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్ల కు అవసరమైన మేరకు పూర్తి అవగాహన ఉండాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. శనివారం ప్రారంభమైన మొదటి బ్యాచ్ శిక్షణ కార్యక్రమాన్ని ఆమె ఆకస్మికంగా సందర్శించి, సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ శిక్షణ కార్యక్రమం ఏప్రిల్ 18, 20, 21 తేదీలలో మూడు రోజుల పాటు నిర్వహించ బడతాయని తెలిపారు. జనగణన ప్రక్రియలో భాగంగా డేటా సేకరణ విధానాలు, ఫార్మ్ ల వినియోగం, సమాచార ఖచ్చితత్వం వంటి కీలక అంశాల పై సిబ్బందికి సమగ్ర అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. డిజిటల్ విధానంలో వివరాల నమోదు పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. జనగణనలో పాల్గొనే సిబ్బంది అత్యంత బాధ్యతతో వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశిం చారు. ప్రతి ఇంటి వివరాలను నిష్పక్షపాతంగా సమగ్రంగా నమోదు చేయాలని ప్రజలకు జనగణన ప్రాముఖ్యత పై సరైన అవగాహన కల్పిస్తూ వారి సహకారం పొందే విధంగా సిబ్బంది పని చేయాలని ఆమె స్పష్టం చేశారు. ఎక్కడైనా సందేహాలు ఉంటే శిక్షణా సమయం లోనే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట తహసీల్దార్ విజయసాగర్, ఎంపీడీవో వెంకటరమణ, సం బంధిత శాఖల అధికారులు, శిక్షణ పొందు తున్న ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు.




## మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిపై జిల్లా కలెక్టర్ సమీక్ష

### నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలి

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ నగరంలో నిర్మాణంలో ఉన్న మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి భవన నిర్మాణ పనులను శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సమీక్షించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి నిర్మాణ పురోగతి పై సంబంధిత అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి అభివృద్ధి పనులపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి, త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.


ఈ సమీక్ష సమావేశంలో ఎంజీఎం పర్యవేక్షకులు హరీష్చంద్ర రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవికుమార్, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ ఆనందం, ఆర్ అండ్ బీ ఈఈ రాజేందర్, ఆర్డీఓ సుమ, ఎల్ అండ్ టీ ప్రాజెక్ట్ డైరెక్టర్ సర్వాణన్, తహసీల్దార్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రంలో యువ ఐపీఎస్‌లకు స్థాన చలనాలు

### వరంగల్ ఏఎస్పీ బదిలీతో పోస్టు ఖాళీ

**మహా వరంగల్ బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పలువురు యువ ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు శనివారం ఏప్రిల్ 18 2026న జీఓ నంబర్ 491 విడుదల చేశారు. మొత్తం తొమ్మిది మంది 2022, 2023 బ్యాచ్ అధికారులకు కొత్త బాధ్యతలు అప్పగించిన ఈ బదిలీల్లో ప్రధానంగా వరంగల్ ఏఎస్పీగా ఉన్న శుభమ్ ప్రకాష్ నగరాలె ను నిజామాబాద్ అదనపు డీసీపీ (అడ్మిన్)గా పంపించడంతో ప్రస్తుతం వరంగల్ ఏసీపీ (ఏఎస్పీ) పోస్టుకు ఖాళీ ఏర్పడి కొత్త పోస్టింగ్ కోసం ఎదురుచూస్తోంది. అదేవిధంగా వరంగల్ (జనగాం) ఏఎస్పీ పాంధరే చేతన్ నితిన్‌ను జగిత్యాల అదనపు ఎస్పీ (అడ్మిన్)గా బదిలీ చేశారు. వీరితో పాటు ఆసిఫాబాద్ ఏఎస్పీ ఎస్.చిత్తరంజన్‌ను అక్కడే అదనపు ఎస్పీగా, కామారెడ్డి ఏఎస్పీ బొక్క చైతన్య రెడ్డిని సంగారెడ్డి అదనపు ఎస్పీగా, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్‌ను మెదక్ అదనపు ఎస్పీగా, భైంసా ఏఎస్పీ రాజేష్ మీనాను వనపర్తికి, ఆదిలాబాద్ ఏఎస్పీ పి.మౌనికను అక్కడే అదనపు ఎస్పీగా నియమించారు.



GENERAL ADMINISTRATION (SPL.B) DEPARTMENT

G.O.Rt.No.491

Dated:18-04-202
Read the followin

1. From the Director General of Police, Telangana, Hyderabad, Lr.No.135/G1/2026, Dated:12.03.2026.
2. From the Director General of Police, Telangana, Hyderabad, Lr.No.9/G1/2026, Dated:12.03.2026.

*****

ORDER:-

The following transfers and postings of IPS officers are notified:-

1. Sri S.Chitharanjan, IPS, (RR:2022), ASP, Asifabad, K.Asifabad is transferre and posted as Addl. SP (Admn), Asifabad in the existing vacancy.
2. Sri Bokka Chaitanya Reddy, IPS (RR:2022), ASP, Kamareddy is transferred ar posted as Addl. SP (Admn), Sangareddy vice Sri Ch.Raghunandan Rao, Adc SP (NC), transferred.
3. Sri Pandere Chetan Nitin, IPS (RR:2022), ASP, Jangaon, Warangal transferred and posted as Addl. SP (Admn), Jagtial in the existing vacancy.
4. Sri Vikrant Kumar Singh, IPS (RR:2022), ASP, Bhadrachalam, B.Kothagudem transferred and posted as Addl. SP (Admn), Medak vice Sri S.Mahender, Adc SP (NC), transferred.
5. Sri Nagrale Shubham Prakash, IPS (RR:2022), ASP, Warangal is transferre and posted as Addl. DCP (Admn), Nizamabad vice Sri G.Baswa Reddy, Addl. S (NC), transferred.

నిర్మల్ ఏఎస్పీ పతిపాక సాయికిరణ్‌ను భైంసా ఏఎస్పీగా, వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టెను ఉట్నూరు ఏఎస్పీగా నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

మహా పత్రిక
ANN తెలుగు

# ఓరుగల్లు.. ఘల్లు ఘల్లు

## ■ ఘనంగా ప్రపంచ వారసత్వ దినోత్సవం
## ■ హనుమకొండ కాళోజీ కళాక్షేత్రంలో ప్రత్యేక కార్యక్రమం
## ■ ప్రేక్షకులను ఆకట్టుకున్న పేరిణి శివతాండవం

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ నగరానికి ఉన్న ఘనమైన చరిత్రను భావితరాలకు అందించడం మనందరి బాధ్యత అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. ప్రపంచ వారసత్వ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం సాయంత్రం హనుమకొండ బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రంలో కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ (కుడా), కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ప్రతినిధులు రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు బీవీ పాపారావు, బీపీ ఆచార్య, ప్రొఫెసర్ పాండురంగారావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, వరంగల్ జిల్లా చారిత్రక, సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి పరిచయం చేయడంలో పాండురంగారావు, పాపారావుల వంటి వారు చేస్తున్న కృషి ప్రశంసనీయం అన్నారు. కాకతీయ సామ్రాజ్యానికి కేంద్రంగా నిలిచిన వరంగల్ చరిత్రను ప్రజలకు విస్తృతంగా తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్ తరాలకు ఈ కళా సంపదను అందించాలనే లక్ష్యంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య మాట్లాడుతూ వరంగల్ సాంస్కృతిక నగరంగా పేరుగాంచిందని తెలిపారు. వరంగల్ కోట, రామప్ప



దేవాలయం, వేయి స్తంభాల గుడి, లక్నవరం వంటి అనేక చారిత్రక ప్రదేశాలు ప్రత్యేకతను కలిగి ఉన్నాయని అన్నారు. ఈ వారసత్వ సంపదను కాపాడి, యువతకు పరిచయం చేయడం అవసరమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా వారసత్వ పరిరక్షణకు కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ, వరంగల్ అంటేనే కాకతీయ సామ్రాజ్యానికి నిలయం అని అన్నారు. కవులు, కళాకారులు, శిల్ప సంపదకు పుట్టినిల్లు అయిన ఈ ప్రాంత వారసత్వాన్ని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. రామప్ప ఆలయాన్ని నెస్కో గుర్తించడం గర్వకారణమని, ఇందులో పలు ప్రముఖుల కృషి ఉందన్నారు. వరంగల్ వారసత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేస్తే పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ, వరంగల్ చారిత్రక వారసత్వాన్ని పరిరక్షించేందుకు కుడా నిరంతరం కృషి చేస్తోందన్నారు. భద్రకాళి, వేయి స్తంభాల గుడి, ఐనవోలు దేవాలయాల పునరుద్ధరణ పనులు చేపడుతున్నామని తెలిపారు. ప్రతి నెల మూడో శనివారం హెరిటేజ్‌కు సంబంధించిన ప్రత్యేక నృత్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఆద్యంతం ఆకట్టుకున్న పేరిణి శివతాండవం ప్రపంచ వారసత్వ దినోత్సవం సందర్భంగా తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచిన పెరిణి శివ తాండవం కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో కళాకారులు ప్రదర్శించిన పేరిణి శివతాండవం ఆద్యంతం ప్రేక్షకులను ఆకట్టుకుంది. గజ్జెల రంజిత్ బృందం ఉత్సాహభరితంగా ప్రదర్శించిన శివుని ఉగ్ర తాండవ రూపాన్ని ప్రతిబింబించే ఈ నృత్యం శౌర్యం, ఉత్సాహం, ఆధ్యాత్మికతను అద్భుతంగా మేళవించింది. నర్తకులు ప్రతి అడుగు, ప్రతి తాళంలో శివుని శక్తిని సజీవంగా ఆవిష్కరించి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. డప్పుల మోత, ఘంటాల నినాదాల మధ్య వేగవంతమైన కాళ్ల కదలికలు, దృఢమైన భంగిమలు వేదికను ఉత్సాహభరితంగా మార్చాయి. శరీర భాష, భావప్రకటనలు, క్రమబద్ధమైన అడుగులు కలిసి పెరిణి నృత్యానికి ప్రత్యేకమైన ఉజ్వలతను తీసుకొచ్చాయి. యోధుల ఆత్మస్థైర్యాన్ని ప్రతిబింబించే ఈ ప్రదర్శన ప్రేక్షకుల్లో జోష్ నింపుతూ ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించింది. నృత్యం అనంతరం కళాకారులను ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, కలెక్టర్లు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కుడా సీపీఓ అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, జిల్లా అధికారులు, కళాభిమానులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.






మహా పత్రిక
ANN తెలుగు

# మహిళల సాధికారతకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుంది

- మహిళలకు గౌరవప్రదమైన స్థానం కల్పించింది కాంగ్రెస్ పార్టీ మాత్రమే
- మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్ ముందుకు తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీయే
- సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, డిసిసి అధ్యక్షులు





**మహా వరంగల్ బ్యూరో:** హన్మకొండ డిసిసి భవన్ లో తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ అధ్యక్షతన జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ సమీక్ష సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీ రెడ్డి, కుడా చైర్మన్, హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామిరెడ్డి , వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఆయుబ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ మహిళల సాధికారత, రాజకీయ ప్రాతినిధ్యం, కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మక పాత్రపై విస్తృతంగా మాట్లాడారు. మహిళా కాంగ్రెస్ ఆవిర్భావం నుంచి నేటి వరకు మహిళల అభ్యున్నతికి, వారి రాజకీయ భాగస్వామ్యానికి, నాయకత్వ వికాసానికి కాంగ్రెస్ పార్టీ విశేష కృషి చేస్తూ వస్తోందని ఆయన స్పష్టం చేశారు. దేశ రాజకీయ చరిత్రలో మహిళలకు గౌరవప్రదమైన స్థానం కల్పించిన పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని పేర్కొన్నారు. మహిళలకు కేవలం మాటల్లో కాకుండా, అధికారంలో, పాలనలో, ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలక స్థానాలు కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ చరిత్ర సాక్ష్యంగా నిలిచిందన్నారు...

భారతదేశానికి తొలి మహిళా ప్రధానమంత్రి ఇందిరా గాంధీని అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే చెందుతుందని ఆయన గుర్తు చేశారు. దేశ అభివృద్ధి, భద్రత, అంతర్జాతీయ స్థాయిలో భారత ప్రతిష్ఠను పెంచడంలో ఆమె పోషించిన పాత్ర చారిత్రాత్మకమని కొనియాడారు. అదే విధంగా దేశ అత్యున్నత రాజ్యాంగ పదవైన రాష్ట్రపతి స్థానంలో మహిళకు అవకాశం కల్పించి మహిళా గౌరవాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీకే చెందుతుందని తెలిపారు. మహిళలు రాజకీయ హక్కుల సాధనలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుండిందని, మహిళా రిజర్వేషన్ బిల్లును తొలిసారిగా పార్లమెంట్ ముందుకు తీసుకొచ్చిన పార్టీ కూడా కాంగ్రెస్ పార్టీయేనని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. మహిళలకు శాసనసభలు, పార్లమెంట్‌లో సముచిత ప్రాతినిధ్యం కల్పించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ ఎన్నో దశాబ్దాలుగా నిరంతర పోరాటం చేస్తోందని పేర్కొన్నారు. మహిళలు సమాజ నిర్మాణంలో కీలక శక్తిగా నిలుస్తారని, వారి అభిప్రాయాలు, నాయకత్వం, నిర్ణయాలు దేశాభివృద్ధికి అత్యంత అవసరమని ఆయన అన్నారు. మహిళా కాంగ్రెస్ నాయకులు గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, మహిళా సమస్యలను ప్రజల ముందుకు తీసుకురావడంలో చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు... రాబోయే రోజుల్లో మహిళా కాంగ్రెస్ మరింత బలోపేతం కావాలని, ప్రతి మహిళకు కాంగ్రెస్ పార్టీ ఆశ్రయంగా నిలవాలని ఎమ్మెల్యే నాగరాజు ఆకాంక్షించారు. మహిళల గౌరవం, భద్రత, అభివృద్ధి, రాజకీయ అవకాశాల విస్తరణలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అగ్రగామిగా ఉంటుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు... ఈ సమీక్ష సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు, జిల్లా మహిళా కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.








# మహిళా బిల్లును నీరుగార్చిన కాంగ్రెస్ పార్టీ

- మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ పార్టీ అడ్డుకునే కుట్ర
- సీఎం రేవంత్ రెడ్డి ఇంటి ముట్టడికి యత్నం
- డాక్టర్ వన్నాల వెంకట రమణ ను అరెస్టు చేసిన పోలీసులు

**మహా వరంగల్ బ్యూరో:** భారత ప్రజాస్వామ్యంలో ఇదొక చీకటి రోజు అని బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెడుతున్న క్రమంలో కాంగ్రెస్ కుట్రపూరితంగా బిల్లును అడ్డుకోవడం రాజ్యాంగ విరుద్ధం అని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకట రమణ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హైదరాబాదులోని సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడికి యత్నించిన డాక్టర్ వెంకటరమణ తో పాటు బిజెపి ముఖ్య నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల కలను సాకారం చేసే దిశగా మహిళా లోకానికి ప్రధాని నరేంద్ర మోదీ 33 శాతం రిజర్వేషన్లతో మహిళా బిల్లును 'మహిళా నేతృత్వంలో అభివృద్ధికి బాటలు వేస్తుంటే కాంగ్రెస్ 'ఇండి' కూటమి కుట్రపూరితంగా దానిని అడ్డుకుని తమ మహిళా వ్యతిరేకతను బట్టబయలు చేసుకున్నాయి. కాంగ్రెస్ పార్టీ దృష్టిలో మహిళలంటే కేవలం ఇందిరా గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంకా గాంధీలు మాత్రమే అని డాక్టర్ వన్నాల వెంకటరమణ ప్రశ్నించారు. ముఖ్యంగా డీలిమిటేషన్ సాకుతో, పార్లమెంట్ సాక్షిగా ప్రతి రాష్ట్రంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ , కేంద్ర హోం మంత్రి అమిత్ షా సమావేశమై ప్రతి రాష్ట్రంలో 50 శాతం సీట్లను పెంచడం వలన అందరికీ సమన్యాయం జరుగుతుందని అన్నారు, కానీ వారికి ఘనత వస్తుందనే అక్కసుతో, ఎక్కడ మహిళలు చట్టసభల్లోకి అడుగుపెట్టి బిజెపికి క్రెడిట్ ఇస్తారో అన్న భయంతో మహిళా బిల్లును నిలిపివేయడం యావత్ మహిళా లోకానికి, వారి హక్కులకు జరిగిన ఘోర అవమానం అని వారు వెంటనే మహిళాలోకానికి క్షమాపణలు చెప్పాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వేముల అశోక్ , రాష్ట్ర బీజేవైఎం అధ్యక్షుడు కుండె గణేష్ , శ్రీవర్ధన్ రెడ్డి తో పాటు వివిధ మహిళా మోర్చ నాయకురాల్లు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ





**మహా వరంగల్ బ్యూరో:** రంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని శనివారం ఉదయం గన్నవరం శ్రీ భువనేశ్వరి పీఠాధిపతులు శ్రీశ్రీ కమలానంద భారతి స్వామి సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన స్వామిజీ కి ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త, చైర్మన్ డాక్టర్ బి. శివసుబ్రహ్మణ్యమ్ ధర్మకర్తలు మోతుకూరి మయూరి రామేశ్వర్రావు, అనంతుల శ్రీనివాస్ ప్రధానార్చకులు భద్రకాళి శేషులు పూర్ణకుంభం, మంగళవాద్యాలు, వేదస్వస్తితో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీ కమలానంద భారతి స్వామివారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ మహా మండపంలో స్వామివారు భక్తులకు తమ అనుగ్రహ భాషణం అందిస్తూ యావద్భారత దేశానికి ఏకశిలా నగరం తలమానికమని విద్యారణ్యులు జన్మించిన ఈ నేల పై జన్మించడం వరంగల్ ప్రజల భాగ్యమని ప్రపంచానికి నాగరికతను నేర్పిన భారత దేశానికి వరంగల్ ఆయువుపట్టని తెలిపారు. విదేశీయుల పాలనలో పేరు మార్చబడిన నగరాలని తమతమ నగరాల పూర్వ నామాలను పునరుద్ధరించుకుంటున్నా యని అలాగే వరంగల్ నగరాన్ని ఏక శిలానగరంగా పేరు మార్చడానికి ప్రజలు నడుం బిగించాలని కోరారు. అనంతరం వందలాదిగా విచ్చేసిన భక్తులకు స్వామివారి హస్తముల మీదుగా ప్రసాదం స్వీకరించారు. హిందువులలో సమస్త వర్ణములవారిని ఆలయ బ్రహ్మోత్సవాలలో యాజమాన్యం పొందేలాగ ఆలయ అధికారులు అన్వయించడం పై తమ హర్షం వ్యక్తంచేశారు. ఈశ్వరుడి సృష్టిలో ఒకరు ఎక్కువ ఒక్కడు తక్కువ కాదని విదేశీయులు చెప్పే వక్రభాష్యాలకు ఇది ఒక గుణపాఠంగా నిలుస్తుందని చెప్పారు. అనంతరం శ్రీ భద్రకాళి దేవాలయాన్ని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆలయానికి విచ్చేసి రేపటి నుండి 10 రోజుల పాటు నిర్వహింపబడే శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా బ్రహో?మూత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టరును ఆవిష్కరించారు. ఆలయ ధర్మకర్తలకు ఆలయాన్ని సందర్శించే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా తరు సూచనలు జారీచేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందవలసినదిగా ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానార్ధకులు భద్రకాళి శేషు ధర్మకర్తలు గాదె శ్రవణ కుమార్ రెడ్డి, పాలడుగుల ఆంజనేయులు పర్యవేక్షకులు కాంతి కుమార్, భక్తులు తదితరులు పాల్గొన్నారు. సాయంత్రం కాంగ్రెస్ యువ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి ఆలయాన్ని సందర్శించే భక్తుల కోసం దేవాలయ ప్రాంగణంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు.

# అభివృద్ధిలో పశ్చిమ నియోజకవర్గం ముందంజ

## రూ.1100 లక్షలకు పైగా నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం








**మహా వరంగల్ బ్యూరో:** ప్రజా పాలన అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శనివారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమానికి నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ పాల్గొన్నారు.మొదటగా 29వ డివిజన్ పోతన నగర్ ప్రాంతంలో యు.ఐ.డి.ఎఫ్, స్టాంప్ డ్యూటీ నిధులు రూ.825 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న స్ట్రాం వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా బల్దియా జనరల్ ఫండ్ ద్వారా రూ.187 లక్షల వ్యయంతో కుంటి భద్రయ్య గుడి సమీపంలో డా. బాబు జగ్జీవన్ రామ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి, అలాగే 11వ డివిజన్ పోతన రోడ్డులో రూ.99.50 లక్షలతో మరో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పనులను నిర్ణీత కాలంలో పూర్తి చేయడంతో పాటు నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని అధికారులకు సూచించారు. వర్షాకాలం నాటికి పనులు పూర్తి అయ్యేలా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసి వేగవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, భద్రకాళి ఆలయ ధర్మకర్త ఓరుగంటి పూర్ణ, మాజీ కౌన్సిలర్ బుద్ద జగన్, డివిజన్ అధ్యక్షులు సంగీత్, సి.ఎం.హెచ్.ఓ డా. రాజారెడ్డి, సి.హెచ్.ఓ రమేష్, ఎం.హెచ్.ఓ డా. రాజేష్, హెచ్.ఓ లక్ష్మారెడ్డి, ఈఈ రవికుమార్, డీఈ శ్రీకాంత్, మొజామిల్ తదితరులు పాల్గొన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు





# తెలంగాణలో ప్లాస్టిక్ పూల నిషేధం?

## త్వరలో అమల్లోకి రానున్న నిషేధం!

**మహా వరంగల్ బ్యూరో:** తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకున్నారని ఇక ప్లాస్టిక్ పూల పై నిషేధం అమల్లోకి తెస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు మార్కెటింగ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసిందని సమాచారం. ఇక నుంచి రాష్ట్రంలోని ప్రభుత్వ మార్కెట్లలో ప్లాస్టిక్ పూలను విక్రయించకూడదని, ఎవరైనా అమ్మితే చర్యలు తీసుకుంటామంటూ హెచ్చరించింది. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ రైతు బజార్లు, ప్రభుత్వ మార్కెట్లలో ఈ నిషేధం అమల్లోకి తెచ్చింది. ఒకవేళ ఎవరైనా అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని, లైసెన్స్ కూడా రద్దు చేస్తామంటూ ప్రకటించింది. సహజ పూలను, వాటి ఉత్పత్తులను మాత్రమే రైతు బజార్లు, మార్కెట్లలో విక్రయించేలా చర్యలు తీసుకోవాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించింది. ఈ మేరకు అన్ని జిల్లాల అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ రైతు బజార్లు, మార్కెట్లలో ప్లాస్టిక్ పూలను ఎక్కువగా అమ్ముతున్నట్లు ఫిర్యాదు వచ్చాయి. సహజ పూలను కాకుండా ప్లాస్టిక్ పూల అమ్మకాలు ఎక్కువగా జరుగుతున్నాయి. అయితే ప్లాస్టిక్ పూల వల్ల సహజ పూల విక్రయాలు జరగడం లేదు. దీని వల్ల తమకు నష్టం జరుగుతోందని పూల వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని ఇటీవల వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా రైతు మేళాలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు వ్యాపారులు ఆయనను కలిసి తమ బాధను వెల్లబోసుకున్నారు. రైతు బజార్లలో ప్లాస్టిక్ పూల వల్ల తమకు ఆదాయం రావడం లేదని, నష్టం జరుగుతుందని పూల వ్యాపారులు వాపోయారు. దీంతో తుమ్మల నాగేశ్వరరావు స్పందించి ఈ మేరకు చర్యలు చేపట్టారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని రైతు బజార్లు, మార్కెట్లలో ఈ ఆదేశాలు వర్తించనున్నాయి.